# MR - 19

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

తరగతి : 9 ] (గరిష్ఠ మార్కులు : 100) [ సమయం : 3.15 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలుంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3 గంటల సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధానపత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా రాయాలి.

### విభాగం - 1

**I. అవగాహన - ప్రతిస్పందన : (32 మార్కులు)**

**1) క్రింది పద్యాలలో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి.** $1 \times 8 = 8$

అక్కట! లాంతులైనఁ బగతైనను జంపన కోరనేల? యొం
డొక్క తెఱంగు లేదె? యది యొప్పదె? బంధు సుహృజ్జనంబు లా
దిక్కున నున్నవారు, గణుతింపక సంపదకై వధించి దూ
ఱెక్కుట దోషమందుటను నీ దురవస్థల కోర్వవచ్చునే ?

(లేదా)

పవి పుష్పంబగు, నగ్నిమంచగు, నకూపారంబు భూమీస్థలం
బవు, శత్రుం డతిమిత్రుఁడౌ, విషము దివ్యాహారమౌ నెన్నఁగా
నవనీమండలి లోపలన్ శివశివే త్యాభాషణోల్లాసికిన్
శివ! నీ నామము సర్వవశ్యకరమౌ! శ్రీకాళహస్తీశ్వరా!

**2) ఈ క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని రాయండి.** $1 \times 8 = 8$

మనమునఁ బక్షపాతగతి ..............................
..............................................................
..............................................................
.............................. భూపతులెల్ల నెఱుంగ నాడుమీ!

(లేదా)

[ Turn Over

కోరికతో ధనాఢ్యుఁడని మల్లి ........................

...............................................................

...............................................................

........................................ శ్రీకర రాజశేఖరా!

3) **ఉపవాచకం నుండి ఇచ్చిన క్రింది సంఘటనలను వరుసక్రమంలో రాయండి.** 8

అ) 1893, సెప్టెంబరు 11వ తేది సోమవారం నాడు విశ్వమతమహాసభలు

ఆ) ఆరేళ్ళ వయస్సులో నరేంద్రుడు తన విద్యాభ్యాసం మొదలుపెట్టాడు.

ఇ) 'గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అని తన దేశప్రజలకు పిలుపునిచ్చాడు.

ఈ) శ్రీరామకృష్ణులు గొప్ప ఆధ్యాత్మిక శక్తి సంపన్నులని నరేంద్రునికి ఆ స్పర్శ తెలిసింది.

4) **క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.** 4 × 2 = 8

శ్రీకృష్ణదేవరాయలు 16వ శతాబ్దివాడు. సాహిత్యంపై ప్రత్యేక అభిమానం కలవాడు. భువన విజయమనే సభామండపంలో సాహిత్య గోష్ఠి నిర్వహించేవాడు. ఎందరో కవి, పండితులను పోషించాడు. ఆయన ఆస్థానంలో అష్టదిగ్గజాలుగ ప్రఖ్యాతి నొందిన ప్రముఖ కవులుండేవారు. వారిలో అగ్రగణ్యులుగా అల్లసాని పెద్దన పేరొందారు. తెనాలి రామకృష్ణుడు వికటకవిగా గుర్తింపు పొందాడు. స్వయంగా కవియైన రాయలు వారు 'ఆముక్తమాల్యద' అనే గొప్ప గ్రంథాన్ని రచించాడు. ఇలా ఎందరో మహానుభావులను సాహిత్యాన్ని పెంచి పోషించినందుకు ఆయన కాలం స్వర్ణయుగంగా పేరొందినది. "దేశభాషలందు తెలుగు లెస్స" అని చాటిన మహనీయుడు రాయలు.

**ప్రశ్నలు :**

అ) రాయల వారి కాలం ఏ విధంగా ప్రఖ్యాతి నొందినది ?

ఆ) సాహిత్య సమాలోచనలు ఎక్కడ నిర్వహించేవారు ?

ఇ) ఆయన ఆస్థానంలో కవులు ఏ విధంగా ప్రఖ్యాతి నొందారు ?

ఈ) పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారు చేయండి.

[ Contd... 3rd

## విభాగం - 2

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (36 మార్కులు)**

అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. $3 \times 4 = 12$

5. 'శివతాండవం' పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను తెల్పండి.

6. 'ప్రేరణ' పాఠం ఆధారంగా 'ఆత్మకథ' అనే సాహిత్య ప్రక్రియను వివరించండి.

7. 'సేఠ్‌జీ' పాత్ర స్వభావాన్ని రాయండి.

ఆ) ఈ క్రింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. $3 \times 8 = 24$

8) కావ్యభాష, వ్యావహారిక భాషలంటే ఏమిటి ? వీటి మధ్య భేదాలు ఏమిటి ?

(లేదా)

కలాం తన ఆశయ సాధనలో ఎలా కృతకృత్యుడయ్యారు ? మీ సొంతమాటల్లో రాయండి.

9) వివేకానందుడు జాతికిచ్చిన సందేశమేమి ?

(లేదా)

సావిత్రీబాయి కాలంలో స్త్రీల పరిస్థితులు ఎలా ఉండేవి ?

10) పగ, ప్రతీకారం మంచివి కాదనీ, శాంతియుత జీవనం గొప్పదనీ మీ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

ప్రేరణ పాఠం స్ఫూర్తితో మీరే అబ్దుల్ కలాం అయితే నేటి విద్యార్థులకు ఏం చెపుతారు ? ఆ సందేశాన్ని రాయండి.

[ Turn Over

## విభాగం - 3

**III. భాషాంశాలు : (32 మార్కులు)**

11) ఓ రాజా నీవే కీర్తిమంతుడవు. చంద్రుడే కాంతిమంతుడు. 2మా॥

ఈ వాక్యంలో అలంకారాన్ని గుర్తించండి.

12) క్రింది పద్యపాదానికి గణ విభజన చేసి ఏ పద్య పాదమో రాయండి. 2మా॥

కావున శాంతిఁ బొందుటయు కర్జము, దా నదియట్టులుండె, శ్రీ

13) క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి

అ) తొందరపడి ఎవరినీ <u>అధిక్షేపించ</u> కూడదు. 1మా॥

గీత గీసిన పదానికి అర్థం రాయండి.

ఆ) ఆహా! ఏమి ఈ సరోజ <u>తావి</u>ని వ్యాపింపచేస్తున్నది. 1మా॥

గీత గీసిన పదానికి అర్థం గుర్తించి విడిగా రాయండి.

ఎ) పరిమళం బి) దుర్గంధం సి) దుర్వాసన డి) తాండవం

14) అ) <u>ఆకాశం</u>లో చుక్కలు మెరుస్తున్నాయి.

గీత గీసిన పదానికి పర్యాయపదం రాయండి. 1మా॥

ఆ) <u>ఏనుగు</u>లు చెఱకుతోటపై దాడిచేశాయి.

గీత గీసిన పదానికి పర్యాయపదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1మా॥

ఎ) ఆవు – గోవు బి) సింహం – పంచాననం

సి) కరి – మత్తేభం డి) పులి – వ్యాఘ్రం

15) అ) విద్యార్థులు <u>విద్య</u> పట్ల శ్రద్ధ వహించాలి. 1మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి

ఆ) మాతృ<u>భాష</u>ను ఆదరించడం మన కర్తవ్యం. 1మా॥

గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి విడిగా రాయండి.

ఎ) భాస  బి) బాస  సి) ఘోష  డి) ఘోష్ఠి

16) అ) మాధవుని చూసిన మాధవి <u>సంతసము</u> నొందె 1మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి.

ఆ) <u>ఒజ్జ</u>ను సదా గౌరవించవలెను. 1మా॥

గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి రాయండి.

ఎ) సజ్జనుడు  బి) స్నేహితుడు  సి) సదాచారుడు  డి) ఉపాధ్యాయుడు

17) <u>సర్వేశ్వరా !</u> మమ్ము కాపాడు. (గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి) 1మా॥

18) 'నిలువు + అద్దం' సంధి పదాలను కలిపి రాయండి. 1మా॥

19) ఘనలోభి <u>రాజౌనా</u> 1మా॥

(గీత గీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి)

ఎ) గుణసంధి  బి) ఉత్వ సంధి

సి) వృద్ధి సంధి  డి) అత్వ సంధి

20) <u>తమ్మివిరులు</u> మనసుకి ఆహ్లాదాన్నిస్తాయి. 1మా॥

గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని రాయండి.

21) <u>సాధుసజ్జనులు</u> గౌరవనీయులు 1మా॥

గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.

22) క్రింది పదాలలో తృతీయా తత్పురుష సమాన పదాన్ని గుర్తించి విడిగా రాయండి. 1మా॥

ఎ) ధనాఢ్యుడు  బి) దుష్టచిత్తుడు

సి) ధర్మాత్ముడు  డి) ధార్మికుడు

[ Turn Over

23) అయ్యో ! ఎంతటి దుర్వార్త గుండెలు పగిలిపోవ వింటిమి. 2 మా॥

(ఈ వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి)

24) **'అరణ్యరోదనం'**

ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి. 2 మా॥

25) **'బూడిదలో పోసిన నెయ్యి'** ఈ జాతీయం ఏ సందర్భంలో ఉపయోగిస్తారు. 2 మా॥

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

26) సమయమిది మిత్ర కార్యంబు చక్కఁజేయ 1మా॥

**ఈ వాక్యానికి సరిఅయిన ఆధునిక భాషాపరివర్తనం గుర్తించి రాయండి.**

ఎ) సమయమిది శత్రు కార్యంబు చక్కఁజేయ

బి) ఇది సమయం మిత్ర కార్యంబు చక్కదిద్ద

సి) మిత్ర కార్యంబున్ చక్కచేయ సమయమిది

డి) మిత్ర కార్యం చక్కగా చేయడానికి ఇది సరైన సమయం

27) శారద గుంటూరు వెళ్ళింది.

(వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి) 1మా॥

28) క్రింది పదాలలో వ్యతిరేకార్థాన్ని ఇచ్చే క్రియను గుర్తించి రాయండి. 1మా॥

ఎ) మాట్లాడినా బి) మాట్లాడక సి) మాట్లాడి డి) మాట్లాడుతూ

29) పోతన మహాభాగవతమును రచించాడు. 1మా॥

(ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి)

[ Contd... 7th

30. నేనెన్నో పుస్తకాలు రాశాను. 1మా॥

(ఈ వాక్యం కర్మణి వాక్యంగా ఇలా ఉంటుంది)

ఎన్నో పుస్తకాలు నాచే ............... ఖాళీని పూరించండి.

31. 'అతడు తెలుగు చక్కగా మాట్లాడగలడు' – ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. 1మా॥

32. 'వాహనాలు వేగంగా నడపవద్దు' – ఇది ఏ రకమైన వాక్యమో రాయండి. 1మా॥

33. మీరు లోపలికి రావచ్చు. 1మా॥

(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించి, విడిగా రాయండి)

ఎ) విధ్యర్థకం బి) అనుమత్యర్థకం

సి) నిషేధార్థకం డి) ప్రశ్నార్థకం.